# అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండా

**మంత్రులు పొంగులేటి, తుమ్మల**

ఖమ్మం రూరల్, మార్చి 13: అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండా అని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం వారు జలగంనగరంలోని ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు హాజరయ్యారు. డీఈవో సోమశేఖరశర్మ, ఎంఈవో శ్యాంసన్ ఉపాధ్యాయులతో కలిసి మంత్రులను సత్కరించి, మెమోంటోలు అందజేశారు. అనంతరం రూ.55 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న పల్లెగూడెం-మంగళగూడెం రోడ్డు విస్తరణ పనులకు, పాపటపల్లి-ఖమ్మం రోడ్ల విస్తరణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బాలసాని లక్ష్మి నారాయణ, ఎంపీపీ ఉమా, నాయకులు రమేష్‌రెడ్డి, మల్లారెడ్డి, స్వర్ణకుమారి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు శంకుస్థాపనలో మంత్రులు తుమ్మల, పొంగులేటి

శంకుస్థాపన చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ కుమార్‌రెడ్డి, పొంగులేటి

### కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

తిరుమలాయపాలెం, మార్చి 13: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో కలిసి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్, జడ్పీటీసీ బెల్లం శ్రీనివాసరావు, చావా శివరామకృష్ణ, రామసహాయం నరేష్‌రెడ్డి, రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వైరా టౌన్, మార్చి 13: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా వైరా రిజర్వాయర్‌కు సాగునీటిని, తాగునీటిని అందించేందుకు రూ.100 కోట్లతో చేపట్టనున్న పనులకు వైరా కుడి కాల్వ హెడ్ స్లూయిస్ వద్ద డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమకుమార్‌రెడ్డి కలిసి బుధవారం శంకుస్థాపనలు చేశారు. స్థానిక కోల్డ్ స్టోరేజీ వద్ద ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అధ్యక్షతన రిగిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టును సాకారం చేసేందుకు ఎంత దూరమైనా ప్రయత్నిస్తానని అన్నారు. ఈ ప్రాజెక్ట్ సుమారు వంద కిలోమీటర్ల దూరం ప్రవహిస్తుందని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ నుంచి తొమ్మిది కిలోమీటర్లు ప్రత్యేక కాల్వ నిర్మించి, ఏన్కూరు మండలం తిమ్మారావుపేట వద్ద ఎన్ఎస్‌పీ కాల్వకు అనుసంధానం చేస్తామని వెల్లడించారు. దీని ద్వారా వైరా రిజర్వాయర్‌లోకి సాగు, తాగునీరు పుష్కలంగా చేరుతుందన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఎడమ కాలువను రెండో జోన్‌లోకి మారుస్తాం.. డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్

మధిర, మార్చి 13: నాగార్జునసాగర్ (ఎన్ఎస్పీ) ఎడమ కాలువ పరిధిలో ఉన్న మూడోజోన్‌ను రెండోజోన్‌లోకి మారుస్తున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మధిరలో రూ.10 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆయన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం పలు అభివృద్ధి పనులు, కార్యక్రమాలకు వారు శంకుస్థాపనలు, శిలాఫలకాలను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, ఎంపీపీ మెండెం లలిత, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ రామనాథం, సూరం శెట్టి కిశోర్, కోనా ధనికుమార్, సయ్యద్ ఇక్బాల్, మల్లాది వాసు, మల్లాది సవిత, తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### సాంకేతిక లోపంతో నిలిచిపోయిన హెలీకాప్టర్ కారులో వెళ్లిన భట్టి, ఉత్తమకుమార్

మధిర, మార్చి 13: డిప్యూటీ సీఎం మల్లు భట్టి, మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి బుధవారం మధిరకు హెలికాప్టర్‌లో వచ్చారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న వారు తిరిగి హెలికాప్టర్‌లో వెళ్లేందుకు సిద్ధమయ్యారు. సాంకేతిక లోపంతో హెలికాప్టర్ నిలిచిపోవడంతో వారు కారులో బయల్దేరి వెళ్లారు.

## 'వసతులను వినియోగించుకొని ఉన్నతంగా ఎదగాలి'

మామిళ్లగూడెం, మార్చి 13: వసతిగృహల్లో చదువుకుంటున్న విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ఆకాంక్షించారు. ఖమ్మంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం (ఏ)లోవసతి గృహ సంక్షేమ అధికారి నెల్లూరి విజయ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన హాస్టల్ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. వసతిగృహాల విద్యార్థులకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తోందని అన్నారు. టెన్త్ విద్యార్థులు శ్రద్ధగా చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఖమ్మం ఎస్‌డబ్ల్యూవో శ్రీలత, హెచ్‌డబ్ల్యూవోస్ బాధ్యులు కోటపాటి రుక్మారావు, విజయలక్ష్మి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ డేలో మాట్లాడుతున్న డీడీ కస్తాల సత్యనారాయణ

## పన్నులు సకాలంలో చెల్లించాలి: కేఎంసీ కమిషనర్

ఖమ్మం, మార్చి 13: నగర ప్రజలందరూ తమ ఇంటి, పంపు పన్నులను చెల్లించాలని కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి కోరారు. నగరంలో బుధవారం పర్యటించిన ఆయన.. వసూళ్ల కేంద్రాలను, అక్కడ కొనసాగుతున్న పన్నుల వసూళ్ల ప్రక్రియను పరిశీలించారు. దుకాణాలు నిర్వహించేవారు ట్రేడ్ లైసెన్స్‌లు కలిగి ఉన్నారా లేదా అని ఆరా తీశారు. ట్రేడ్ లైసెన్స్‌లు కలిగిన ప్రతి ఒక్కరూ వాటిని రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ సంపత్, రెవెన్యూ అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు, పంపు బిల్లుల వసూళ్ల ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్

## జీరో బిల్లుల తిప్పలు..

### కార్యాలయాల ఎదుట ప్రజల పడిగాపులు

ఖమ్మం రూరల్, మార్చి 13: ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు సరికొత్త చిక్కులు తెచ్చి పెడుతున్నాయి. జీరో కరెంటు బిల్లులు కొంతమందికి అమలై, మరికొంత మందికి అమలు కాకపోవడంతో ప్రజలు కార్యాలయాల ఎదుట పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. ఆరు గ్యారెంటీలకు సంబంధించి ప్రజలు ప్రజాపాలనలో దరఖాస్తు ఇచ్చారు. దరఖాస్తుల ఆన్‌లైన్‌లో అనేక తప్పిదాల కారణంగా ప్రజలకు పథకాలు అమలు కాలేదు. ఈ విషయంపై ప్రజలు అధికారులను ప్రశ్నించగా మరోమారు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడంతో కార్యాలయాలకు క్యూ కడుతున్నారు. ఇదే విషయంపై అధికారులను వివరణ కోరగా ఎంపీడీవో కార్యాలయంలోనే దరఖాస్తులను ఎడిట్ చేస్తారని చెప్పడం విశేషం. దీంతో లబ్ధిదారులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది.

దరఖాస్తులను అధికారులకు అందజేసి వెయిట్ చేస్తున్న ప్రజలు

## నిండు నూరేళ్లూ చల్లగా వర్ధిల్లండి..

### ఆర్జేసీ కృష్ణ తనయ దంపతులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 13: నిండు నూరేళ్లూ చల్లగా వర్ధిల్లాలని నూతన దంపతులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీర్వదించారు. ఎస్‌బీఐటీ, ఆర్జేసీ విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ కుమార్తె ధాత్రి వివాహం ఇటీవల జరిగింది. కాగా, నూతన దంపతులు బుధవారం హైదరాబాద్ వెళ్లి మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ వారిని దీవించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత కూడా నూతన వధువరులను ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా కృష్ణ దంపతులు ఆమెకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.


నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న మాజీ సీఎం కేసీఆర్

## మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

రఘునాథపాలెం, మార్చి 13: రాష్ట్రంలో అత్యధిక శాతంగా ఉన్న మున్నూరుకాపు కులస్తుల కోసం కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల మున్నూరుకాపు సంఘం జిల్లా బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు నగరంలోని ఓ ఫంక్షన్ హాల్లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 100 రోజుల్లోనే మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అన్నారు. సంఘం నాయకులు ఆకుల గాంధీ, కనిశెట్టి విజయ్‌కుమార్, జాబిశెట్టి శ్రీనివాసరావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, పిన్ని కోటేశ్వరరావు, మేకల భిక్షమయ్య, నర్సయ్య, పొన్నం వెంకటేశ్వర్లు, పారా ఉదయ్, మడూరి పూర్ణచందర్‌రావు, ముత్యం ఉప్పల్‌రావు, కావేరి సాయి, కేదాసు నర్సయ్య, గుండెపునేని నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

### 'క్రమశిక్షణ, సమయపాలనతోనే విజయం సాధ్యం'

రఘునాథపాలెం, మార్చి 13: క్రమశిక్షణ, సమయపాలనతోనే విజయం సాధించవచ్చునని మల్లెమడుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పమిడిమర్రి వీరభద్రరావు పేర్కొన్నారు. పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు పరిశ చారిటబుల్ ట్రస్టు బాధ్యులు సమకూర్చిన పరీక్షా సామగ్రి పంపిణీ కార్యక్రమంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు కృష్ణవేణి, శారద, హేమలత, ఉమామహేశ్వరి, అన్నాజీ, దేవమణి, శైలజ, వెంకట్రావు, సంధ్యారాణి, ఉమామహేశ్వరి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 13: జిల్లా కేంద్ర గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరంలో ఇటీవల కుప్పకూలిన జిల్లా గ్రంథాలయ భవనం స్థానంలో రూ.2.80 కోట్లతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. మేయర్ నీరజ, కలెక్టర్ వీపీ గౌతమ్, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్‌సురభి, అదనపు కలెక్టర్, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

### మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

తిరుమలాయపాలెం, మార్చి 13: మండలంలో ఇటుకబట్టికి చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. తిరుమలాయపాలెం ఊరు బయట ఇటుక బట్టీ నిర్వహిస్తున్న వ్యక్తి రెండు ట్రాక్టర్లతో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్నాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనపర్చుకొని రెవెన్యూ కార్యాలయానికి తరలించారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రామకృష్ణ తెలిపారు.

### రామచంద్రబంజరలో పోలీసుల కవాతు

పెనుబల్లి, మార్చి13: మండలంలోని రామచంద్ర బంజరలో బుధవారం ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు.

### ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి

సత్తుపల్లి రూరల్, మార్చి 13: ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకున్నది. హెడ్ కానిస్టేబుల్ చెన్నారావు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన మల్లెల్లి విశ్వనాథం(63) ద్విచక్రవాహనంపై సత్తుపల్లి వస్తుండగా సింగరేణి సమీపంలో వెనుక నుంచి సత్తుపల్లి వైపు వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విశ్వనాథానికి తీవ్రగాయాలు కాగా స్థానికులు చికిత్స కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుని కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### పేకాట స్థావరంపై దాడి

చింతకాని, మార్చి 13: మండల పరిధిలోని ప్రొద్దుటూరులో పేకాట స్థావరంపై చింతకాని ఎస్సై షేక్ నాగుల్‌మీరా ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. వారి నుంచి 2 సెల్ ఫోన్లు, రూ. 4,700నగదు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న నలుగురిపై కేసులు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

### సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం: తమ్మినేని

ఖమ్మం కమాన్‌బజార్ మార్చి 13. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నగరంలోని సుందరయ్య భవన్‌లో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొమ్ము శ్రీను అధ్యక్షతన బుధవారం జరిగిన పాలేరు నియోజక వర్గ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మద శక్తులకు వ్యతిరేకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సరళ, క్, బషీరుద్దీన్, ప్రసాద్, రమణారెడ్డి, నరసయ్య, వీరన్న, నాగేశ్వరరావు ఉనారు.

### నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

పెనుబల్లి, మార్చి13: సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి గురువారం మండలంలో పర్యటించనునట్లు మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కుప్పెనగుంట్ల, 11 గంటలకు పాతకుప్పనకుంట్ల, మధ్యాహ్నం 12 గంటలకు కొండ్రుపాడు, మధ్యాహ్నం 1 గంటలకు టేకులపల్లి టు కొర్లగూడెం బీటీ రోడ్డు శంకుస్థాపన, 3 గంటలకు అగ్రహారంతండా, 3.30 గంటలకు రామచంద్రారావుబంజర, 4.30 గంటలకు మండాలపాడు టు మొండికుంట బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

### పట్టాలిచ్చిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

పెనుబల్లి, మార్చి13: కేసీఆర్ ప్రభుత్వం గృహలక్ష్మి పేరిట పట్టాలిచ్చిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల గృహాలు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు కోరారు. బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ తహసీల్దార్, ఈవోఆర్డీకు వినతిపత్రం అందజేశారు. నాగసుజాత, కనకదుర్గా, నందిని, శ్రీదేవి, చుక్కమ్మ, సత్యం, ప్రసాద్, నాగేశ్వరరావు, రామారావు, నరసింహారావు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఓటు దరఖాస్తుకు నేడే ఆఖరు

సత్తుపల్లి, మార్చి 13: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి గురువారం చివరి తేదీ అని ఆర్డీవో శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటు కోసం ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

### బీటెక్ ఫలితాల్లో 'సాయిస్ఫూర్తి' ప్రతిభ

సత్తుపల్లి రూరల్, మార్చి 13: బీటెక్ మొదటి సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాల్లో సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శేషారత్నకుమారి బుధవారం తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను రాజ్యసభ సభ్యుడు, హెటిరో డ్రగ్స్ అధినేత బండి పార్థసారథి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విత, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, కళాశాల చీఫ్ కౌన్సిలర్ జవహర్, ఇంజినీరింగ్ విభాగాల అధిపతులు అభినందనలు తెలిపారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మోదుగు రమేష్**, S/o : **కృష్ణయ్య, వయస్సు** : 35 సం॥లు, **నివాసం** : జన్నారం గ్రామం, ఏన్కూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు -A:** 1వ పార్టీవారు : మోదుగు రమేష్ గారివాటా విలువు రూ. 12,11,000/-లు, ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్,వైరా సబ్ రిజిష్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, ఏన్కూరు మండల పరిషత్, జన్నారం గ్రామ పంచాయితీలో చేరిన జన్నారం గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన గృహసహిత నివేశన స్థలము విస్తీర్ణం చ॥గ॥ 483.55లు మింజుమల విస్తీర్ణం చ॥గ॥ 270.22 లు, ఇందుకు సరియగు చ॥మీటర్లు 225.93 అందుగల ఇ.నెం. 1-59/1, అసెస్మెంట్ నెం. 908గా గల గృహము యొక్క ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 432.0లు మరియు ఏ.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 672.0లు అట్టి గృహమునకు గల విద్యుత్ సర్వీసు మీటరు విద్యుత్ వగైరా ఫిట్టింగులతో గల గృహము యొక్క వార్షిక అద్దె విలువ రూ.8,000/-లు గృహము యొక్క వయస్సు 10 సం॥లు, **డాక్యుమెంట్ నెం. 3843/2023** అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : కారుమంచి ఏసు గారి గృహము, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : మోదుగు కృష్ణయ్య గారి ఖాళీ స్థలము, **దక్షిణం** : మన్నే శ్రీను గారి గృహము.
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
**CHANGE OF NAME**
★ I, **CAHNDRA MADHUSUDHAN RAO** CHANGED MY NAME AS **CHANDRA MADHUSUDHAN**, S/o. CHANDRA SATYANARAYANA, R/o. H.No: 6-96, 1st LINE, SRINAGAR COLONY, LAXMIDEVIPALLI, KOTHAGUDEM - 507101, BK.DIST. KMM

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **నీలం జయ**, W/o : **అంజనేయులు, వయస్సు** : 44 సం॥లు, **నివాసం** : ఇ.నెం. 1-139, తల్లాడ గ్రామము, తల్లాడ మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి:** ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ వైరా సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, వైరా మండల పరిషత్ వైరా మున్సిపాలిటీలో చేరిన సోమవరం గ్రామ రెవిన్యూకు చెందిన ఇందిరమ్మ కాలనీలో గల నివేశన స్థలము విస్తీర్ణము : చ॥గ॥ 120-75లు, ఇందుకు సరియగు చ॥మీ॥ 100-95లు, అదుగల ఇ.నెం. 5-1/50/A/2గా గల గృహము యొక్క ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 544-00లు, అట్టి గృహము యొక్క వయస్సు : 10సం॥లు వార్షిక అద్దె రూ.36,000/-లు, **డాక్యుమెంట్ నెం. 3587/2023** అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : షేక్ జాన్‌బీ గారి స్థలము, **పడమర** : మున్సిపాలిటీ రోడ్డు, **ఉత్తరం** : గుడ్డ శ్రీను గారి గృహము (5-1/50/A/1), **దక్షిణం** : షేక్ నజీబి గారి స్థలము.
**దండా సుధాకర్ రావు,** అడ్వకేట్, ఖమ్మం.
**సెల్ : 9399311809**

మన రాష్ట్రం మన పత్రిక
**నమస్తే తెలంగాణ**
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

**సెల్ : 9182777073**
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
**సెల్ : 9182777616**

### ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన

ఎర్రుపాలెం, మార్చి 13: మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజాపాలన హెల్ప్ డెస్క్‌ను జడ్పీ సీఈవో ఎస్.వినోద్ బుధవారం సందర్శించారు. అప్‌లోడ్ సమయంలో ఎదురవుతున్న సమస్యలను కంప్యూటర్ ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు, మండలంలో బోర్ల వివరాలు ఇవ్వాలని మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. నీటి ఎద్దడి ఎక్కడా కూడా తలెత్తకుండా చూడాలని ఎంపీవో శ్రీలక్ష్మీను ఆదేశించారు. ఆయన వెట ఎంపీడీవో బీ.సురేంద్ర, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### 'శ్రీచైతన్య' విద్యార్థుల సామాజిక సేవ

ఖమ్మం రూరల్, మార్చి 13: మండలంలోని పొన్నెకల్ శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు తమ ఔదార్యం చాటుకున్నారు. ఈ నెల 21,22 తేదీల్లో కళాశాలలో జరిగే శ్రీచైతన్య ఉత్సవ్-2024లో భాగంగా బుధవారం విద్యార్థులు ఖమ్మం నగరంలోని పలు అనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలను సందర్శించారు. మండలంలోని పెద్దతండలోని వాసవీ అనాథ ఆశ్రమానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ పన్నాల కృష్ణమూర్తి తెలిపారు. ఇంటెలిజెన్స్ డీఎస్సీ రవికుమార్, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి గీతిక, కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం బ్రహ్మం, ప్రకాశ్, శ్రీనివాస్, ఏవో వైశాలి, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

### కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చింతకాని, మార్చి 13 : మండల కేంద్రంలోని రైతువేదికలో రూ.47,05,452 విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను తహసీల్దార్ ఎన్ రమేశ్, జడ్పీటీసీ కిశోర్, ఎంపీపీ పూర్ణయ్య, వైస్ఎంపీపీ గురజాల హనుమంతరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, గిర్దావర్ పగడాల ఉష, సత్యావతి, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### శివాలయం ఆదాయం రూ.5.74లక్షలు

కల్లూరు, మార్చి 13: మహాశివరాత్రి సందర్భంగా కల్లూరులో కొలువైన శివాలయం(అయ్యప్పస్వామి) జాతర ఆదాయం రూ.5,74,628 వచ్చినట్లు ఆలయ చైర్మన్ ఎం.వేణుగోపాల్ బుధవారం తెలిపారు. వేలం పాటలు, అభిషేకం, దర్శనం, షాపులపై ఆదాయం, విరాళాలు, కల్యాణకట్నాలు, హుండీ, ఇతర ఆదాయం కలిపి ఈ